# ప్రభుత్వ భూముల స్వాధీనం



వివరాలు 2లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 13 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 8

# అంతా నేనే...!



## అసహనం వ్యక్తం చేస్తున్న ధర్మకర్తలు

## అధికారులతో సైతం కొరవడిన సఖ్యత

## జాతర గడువు సమీపిస్తుండడంతో బయటపడుతున్న లుకలుకలు

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర గడువు సమిస్తుడడంతో ధర్మకర్తలు, అధికారుల మధ్య లుకలుకలు బయటపడుతున్నాయి. ఓ ట్రస్టు సభ్యుడు అంతా నేనే అంటూ వ్యవహరిస్తున్న తీరుతో మిగతావారంతా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ధర్మకర్తలు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతు జాతర పనులు చేపట్టాల్సి ఉండగా ప్రతి పనిలో ఎవరిని సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంతో తాము ఉత్సవహ విగ్రహాలానే ఉండాలా అంటూ ఆవేదన చెందుతున్నారు. ధర్మకర్తలు, అధికారుల మధ్య సమన్వయం లోపించడంతో జాతర విజయవంతంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్కసారక్క జాతర తరువాత రెండోవ అతిపెద్ద జాతర పేరొందిన శ్రీ లింగమంతులస్వామి(పెద్దగట్టు) జాతర ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు జరగనుంది. జాతర నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.5కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ తరువాయి 2లో..

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయలని పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. బుధవారం తుర్కపల్లి మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన నాయకులు, కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కార్యకర్తల అభీష్టం మేరకే పార్టీ బీ ఫామ్స్ అందచేయడం జరుగుతుందని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతిపక్షాలు చేస్తున్న అనవసరపు రాద్ధాంతాలను తిప్పి కొట్టాలని సూచించారు. పార్టీ నియమ నిబంధనలను ఎవరు ఉల్లంగించిన ఉపేక్షించలేదని, పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన సస్పెండ్ చేయడానికి కూడా వెనకడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజా ఎంపీటీసీలు కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, మోహన్ బాబు నాయక్, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ఎలుగల రాజయ్య, పలుగుల శ్రీనివాస్, భాస్కర్ నాయక్, నర్సింహులు, శెట్టయ్య, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాలని పిలుపు

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

# పెద్దగట్టుపై ఫ్లెక్సీల లొల్లి

అధికార పార్టీ నేతల ఫ్లెక్సీలు తొలగించకపోవడంపై ప్రతిపక్షాలు అభ్యంతరం

అధికారుల తీరును సోషల్‌మీడియా వేదికగా తప్పు పడుతున్న నేతలు



వివరాలు 2లో...

# భూభారతి నూతన చట్టంపై రైతులు అవగాహన పెంచుకోవాలి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా అమలు భూ భారతి చట్టం విత్తనచట్టాలు వ్యవసాయ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని భూభారతి రూపశిల్పి వ్యవసాయ భూమీ చట్టాల నిపుణులు భూమి సునీల్ అన్నారు. జిల్లా గట్టుప్పల మండలం నామాపురం గ్రామంలో లీఫ్స్, గ్రాస్ సుచింత సంస్థల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా అమలు భూ భారతి చట్టం విత్తనచట్టాలు వ్యవసాయ చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సునీల్ ముఖ్యఅతిథిగా పాల్గొని తరువాయి 2లో..



## పెద్దగట్టుపై ఫ్లెక్సీల లొల్లి

**ప్రజాపక్షం/చివ్వెంల:** శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) ఆవరణంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై లొల్లి మొదలైంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఫ్లెక్సీల ఏర్పాటు నిషేదం ఉన్నా అధికార పార్టీ నేతలు గట్టుపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ప్రతిపక్ష పార్టీల నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 16 నుండి 20వరకు జరిగే జాతరకు వివిధ ప్రాంతాల నుండి ఇప్పటికే భారీగా భక్తులు తరలి వస్తున్నారు. వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఓటర్లను ప్రభావితం చేసేలా ఉన్నాయని బిఆర్ఎస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫ్లెక్సీలను తొలగించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో సోషల్‌మీడియా వేదికగా వారు తీరును తప్పు పడుతూ పోస్టులు పెడుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగిస్తారా... లేదా అలాగే ఉంచుతారా వేచి చూడాల్సిందే.

## ప్రభుత్వ భూముల స్వాధీనం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెం. 54, 55లలో సుమారు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోని శుభ్రం చేసినట్లు తహసీల్దార్ హరిబాబు అన్నారు. బుధవారం స్తానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం గ్రామంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయం, ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్‌వాడి కేంద్రం భవనాల వద్ద కొంత ఆక్రమణకు గురై ఉండగా పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగి చెత్తాచెదారంలో ఉంది. ఆక్రమించి గడ్డివాములు, పెంట వేసిన వారు తొలగించాలని కోరామన్నారు. భూమిని శుభ్రం చేసి ప్రభుత్వ కార్యాలయాలు గాని విద్యా సంస్థలను గాని నిర్మించేందుకు ప్రతిపాదిస్తామని తెలిపారు. ఆయన వెంట ఆర్ఐలు రామకృష్ణ, టి.రామకృష్ణ, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.



## అర్చకునిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకులు రంగరాజన్ ఆచార్యపైన దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మిర్యాలగూడ బ్రాహ్మణ సంగం ఆధ్వర్యంలో బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏవో శ్రీనివాస్‌శర్మకు వినతిపత్రం అందచేశారు. ఆలయ అర్చకులపై మూకుమ్మడి దాడి చేయడం హేయమైన చర్య అని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. వినతిపత్రం అందచేసిన వారిలో లక్ష్మీ నారాయణశర్మ, అనంతకృష్ణశర్మ, రబరినాద్ శర్మ, సాంబయ్యశర్మ, రామ్మోహన్‌శర్మ, నాగేందర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భద్రతే షీటీమ్ ప్రధాన లక్ష్యం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బాలికల, స్త్రీల భద్రతే షీటీం ప్రధాన లక్ష్యమని ఏఎస్ఐ షరీఫ్ అన్నారు. బుధవారం స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షీటీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈవ్ టీజింగ్, సోషల్ మీడియాపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, పిల్లల పట్ల నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ముందుగానే గుర్తించబడిన ఇబ్బందికర ప్రాంతాల్లో షీటీమ్స్ ప్రతి రోజు పనిచేస్తుందన్నారు. బాదితులు నేరుగా కాని, సామాజిక వేదికల ద్వారా కాని వాట్సాప్ లేదా హాక్ ఐ యాప్ ద్వారా కాని తమ ఫిర్యాదులను షీటీం అధికారులకు తెలియచేయాలన్నారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి మాట్లాడుతూ మహిళలు తమపై జరుగుతున్న దాడులను షీటీం బృందాలకు తెలియచేయడానికి వెనుకాడవద్దని, ధైర్యంగా ముందడుగు వేసి తమను తాము రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు మధు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల వారికి వైద్య సేవలు అందుబాటులో ఉండాలి



**ప్రజాపక్షం/ నాంపల్లి:** గ్రామీణ ప్రాంతాల వారికి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్వేరోస్ జిల్లా అధ్యక్షులు ఆకులపల్లి నరేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కేతేపల్లిలో లేజర్ ఆప్టికల్స్ దేవరకొండ వారిచే స్వేరో విద్యార్థి సంఘం ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు.ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆ గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైదులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతలలో ఉన్న ప్రజలు వ్యవసాయానికి ఇచ్చినటువంటి శ్రద్ధ తమ ఆరోగ్యలకు ఇవ్వరని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాలలో ఉన్న ఆరోగ్య సేవలను గ్రామీణ ప్రాంతాలకు తీసుకోవచ్చిన సంఘ నాయకులకు అభినందలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చారి, సురేష్, నవీన్, స్కూలు టీచర్ గాదేపాక వేల్పద్రి, కాశిమల్ల జంగయ్య, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి





**ప్రజాపక్షం /నల్లగొండ :** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా పెంచుతాయని, అదే విధంగా క్రీడలను అలవాటుగా చేసుకుంటే జీవితంలో వచ్చే ఒడిదుడుకులను, అనుకోని పరిస్థితులను తట్టుకునే సామర్థం వస్తుందని డిఎస్‌పి కె శివరాం రెడ్డి అన్నారు. జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన మిషన్ పరివర్తన్ యువతేజంలో భాగంగా పిలుపునిచ్చిన కబడ్డీ పోటీలు పోలీస్ స్టేషన్ స్థాయిలో పూర్తిచేసుకుని ఎంపికకాబడిన క్రీడాకారులను సబ్ డివిజన్ స్థాయిలో కబడ్డీ పోటీలను పట్టణంలోని ఎన్జీ కళాశాలలో డిఎస్‌పి కె శివరాం రెడ్డి ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ క్రీడలు ఓటమిని తట్టుకునే శక్తిని, జట్టుగా గెలుపొందే పట్టుదలని ఇస్తాఅన్నారు. ఓటమిని కూడా కసితో, పట్టుదలతో ప్రయత్నించి గెలుపుకి నాందిగా మలుచుకోగలుగుతారు అని, జట్టుగా కలిసి ఓటమిని జయించే దృఢత్వం పెరుగుతుందని తెలిపారు. యువత చెడువ్యసనాల బారిన పడుతున్నారని, చిన్న చిన్న కారణాలకే ఆత్మహత్యల దాకా వెళ్తున్నారని, మానసిక ధైర్యాన్ని కోల్పోతున్నారని, అదే క్రీడలను మన రోజువారి చర్యలో భాగంగా చేసుకుంటే ప్రతి విషయానికి తొందరపాటు నిర్ణయాలు తీసుకోరని, క్లిష్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు, శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ రాజు, ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ కరుణాకర్, టూ టౌన్ ఎస్ఐ నాగరాజు, వన్ టౌన్ ఎస్ఐలు శంకర్, సందీప్ రెడ్డి, కనగల్ ఎస్ఐ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 1104 యూనియన్ వజ్రోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** అనునిత్యం కార్మిక శ్రేయస్సుకై కృషి చేస్తూ అనేక అవరోధాలను అధిగమిస్తూ అనేక సవాళ్లను అధిగమిస్తూ కార్మికులకు సేవ చేస్తున్న మన 1104 యూనియన్ చరిత్ర మరువలేనిదని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ జిల్లా కార్యదర్శి,రాష్ట్ర ఉపాధ్యక్షులు యన్.వెంకటయ్య అన్నారు. 1104 యూనియన్ ఏర్పడి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్ర నాయకత్వ ఆదేశాల మేరకు బుదవారం విద్యుత్ కార్మిక సంక్షేమ (యూనియన్ ఆఫీస్)గొల్లగూడలో వెంకటయ్య ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అయన కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ యూనియన్ ఏర్పడి 75 సంవత్సరాలుగా నిత్యం పోరాటాలు చేస్తూ, ఏ పార్టీకీ అనుబంధం లేకుండా, మన తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ శాఖలో మెజార్టీ సంఘంగా కొనసాగుతున్నందుకు చాలా సంతోషం అన్నారు.ఇటువంటి సంఘాన్ని నడిపించిన పూర్వ నాయకుల సేవలను కొనియాడుతూ రాబోయే కాలంలో కూడా విద్యుత్తు వినియోగదారులకు మంచి సేవలు అందించి విద్యుత్ శాఖకు,రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు టి శ్రీనివాస్, నల్లగొండడివిజన్ అధ్యక్షులు పి.రాంబాబు, సర్కిల్ యూనిట్ అధ్యక్షులు డి కోటి, కార్యదర్శి కత్తుల సీనయ్య,పివి నాయక్, పర్వేజ్, భీమార్జున్ రెడ్డి, జిల్లా కోశాధికారి శ్రావణ్ కుమార్‌తో పాటు వివిధ హోదాలో ఉన్న యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## భూభారతి నూతన చట్టంపై రైతులు అవగాహన పెంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ భూ భారతి చట్టం రూపకల్పన కమిటీ సభ్యులు గత 24 సంవత్సరాలుగా భూమి హక్కుల పైన వాటి అమలుపైన అనేక పోరాటాలు చేస్తూ వచ్చామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ధరణి చట్టం ఏర్పడినది. ఈ చట్టం ద్వారా సంపన్నులకే అనేక లాభాలు జరిగినాయి అని పేదలు భూమిపై హక్కు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు భూమిపై హక్కు ఉండటానికి భూభారతి చట్టంలో అనేక మార్పులు చేర్పులు చేశామని చట్టం అమలుకు తాసిల్దార్ కు ,ఆర్డీవోకు ప్రత్యేక అధికారాలను పొందుపరచడం జరిగిందన్నారు.ఈ చట్టం తేవడానికి భారతదేశంలో అనేక రాష్ట్రాల్లో భూ చట్టాలను పరిశీలించి అధ్యయనం చేసి భూభారతి చట్టాన్ని రూపకల్పన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తిరందాస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ కరుణాకర్ దేశాయ్, హైకోర్టు సీనియర్ న్యాయవాది జీవన్ కుమార్, గ్రామాభివృద్ధి సేవా సమితి (గాస్) స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డాక్టర్ కంచుకట్ల సుభాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్,మహేశ్వరం సతీష్, పగడాల లింగయ్య, గొట్టిముక్కుల ప్రకాష్ రామకృష్ణయ్య కంచుకట్ల యాదయ్య జాజుల యాదయ్య, ఈద, శేఖర్ సురిగి వెంకటేష్, భీమనపల్లి రాములు మాజీ ఉపసర్పంచ్, దేవనపల్లి ధర్మయ్య నడ్డి లచ్చయ్య జనగాం యాదయ్య హైదరాబాద్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతా నేనే...!

(మొదటి పేజీ తరువాయి..)

నిధులతో పాటు వివిద టెండర్ల ద్వారా దేవాదాయ, మున్సిపల్ శాఖలకు దాదాపు రూ.ఒక కోటి 10లక్షలకు పైగా ఆదాయం సమకూరింది. గతంలో అన్నడు లేని విధంగా ఆదాయం సమకూరిన జాతర నిర్వహణ ఏర్పాట్లు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ప్రధానంగా గట్టుపైన జాతర నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్న ట్రస్టుబోర్డు సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు మధ్య సమన్వయం లోపించడం స్పష్టంగా కనిపిస్తుంది. ట్రస్టుబోర్డు సభ్యుల్లో ఒకరు అంతా తానే నంటూ వ్యవహరిస్తున్న తీరు మిగతా సభ్యులు, అధికారులను ఇబ్బందులకు గురి చేయడంతో లుకలుకలు బయటపడుతున్నాయి. జాతరకు 15రోజుల ముందు నిర్వహించే దిష్టిపూజ మొదటి ఉత్సవం రోజే అతగాడి తీరును భక్తులను ఇబ్బందులకు గురి చేయడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. దేవాదాయ శాఖ అధికారులకు ట్రస్టు బోర్డు సభ్యులు సూచనలు, సలహాలు ఇస్తూ జాతర నిర్వహణ పనులలు చేయించాల్సి ఉంది. ఏ పని చేయాలనుకున్న మొదట సమావేశమై నిర్ణయంతీసుకున్న తరువాత పనులు మొదలు పెట్టాల్సి ఉండగా ఎవ్వరిని సంప్రదించకుండా ట్రస్టు సభ్యుల్లోని ఓ వ్యక్తి చలువ పందిళ్లు, దేవాలయానికి రంగులు వేయించడం, శాలువాలు, దండలు, దేవాలయ అలంకరణ పూలు, పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన బ్లీచింగ్ పౌడర్, చీపుర్లు సైతం అతనే స్వతహగా మాట్లాడి తనకు నచ్చిన వారికి పనులు కట్టబెట్టడంతో మిగతా సభ్యులకు, అధికారులు అసహనానికి గురవుతున్నారు. ఆర్థికప్రయోజనాల కోసమే ఆ సభ్యుడు ఇలా అంతా నేనే అంటూ.. వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇతగాడి తీరును తప్పుపట్టి ప్రశ్నిస్తే నేను గత అధికార పార్టీలో ఉండి నాటి మంత్రినే ధిక్కరించి వాడిని... కాంగ్రెస్ గూటికి చేరిన నేను మీలాంటి వారికి సమాధానం చెప్పుకోవాల్సిన వసరం లేదంటూ హేలన చేసేలా మాట్లాడడం విస్మయానికి గురి చేస్తుంది. గతంలో ఏ సభ్యులు ఇంత దిగజారి వ్యవహరించలేదని గట్టుపై బహిరంగంగానే ధర్మకర్తలు, ఉద్యోగులు, భక్తులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన పాలకులు, ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని అంతా నేనే అంటున్నా.. ఆ ట్రస్టు సభ్యున్ని ఏకపక్ష నిర్ణయాలకు బ్రేక్ వేస్తేనే జాతర విజయవంతం అవుతుందని భక్తులు సైతం వాపోతున్నారు.

## అనారోగ్యంతో షేక్ మహబూబ్ మృతి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు ఖాజా మొయినోద్దిన్ తండ్రి షేక్ మహబూబ్ (85) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయన కొంత కాలం నుండి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. అంత్యక్రియలు గురువారం వారి స్వగ్రామం గుమ్మడవెల్లిలో నిర్వహించనున్నట్లు ఆయన కుమారులు తెలిపారు. మహబూబ్ పార్థివ దేహానికి పలువురు రాజకీయ నాయకులు, పలువురు ప్రముఖులు, మీడియా, పత్రికా మిత్రులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు.



## యువత క్రీడ స్ఫూర్తిని అలవార్చుకోవాలి

### ఎస్ఐ క్రాంతికుమార్

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నిర్వహించిన మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో కబడ్డీ పోటీలను విజయవంతం గా నార్కట్ పల్లి ఎస్ ఐ క్రాంతికుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ పోటీలలో విజేతగా నిలిచిన జట్టుకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ఎస్ఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ నేటి తరం యువత చెడు అలవాట్లకు దగ్గరవుతున్నారని, వాటి భారీ న పడకుండా క్రీడా స్ఫూర్తి ని పెంచుకున్నట్లయితే భవిష్యత్ బాగుంటదని, అంతేకాకుండా క్రీడలు మానసిక ఉల్లాసన్ని కలిగిస్తుందన్నారు. పట్టణంలో నిర్వహించిన పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి సబ్ డివిజన్ స్థాయికి పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ ఆంజనేయులు, సిబ్బంది జవహర్ నెహ్రూ, మహేష్, ఎస్ పి ఆర్ స్కూల్ పి ఈ టీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రవి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం /మునుగోడు:** టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి నారబోయిన రవి ముదిరాజ్ బుధవారం జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోటీ నారాయణ,మాజీ ఎంపిటిసిలు, పందుల భాస్కర్,జిట్టగోని యాదయ్య,వనం యాదయ్య,మాజీ సర్పంచ్లు గుర్రాల పరమేష్, పంతంగి స్వామి,జంగిలి నాగరాజు, అన్వర్,కుంభం చెన్నారెడ్డి, పగిడిమర్రి నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేలు ఇవ్వాలి: అనంతుల



**ప్రజాపక్షం/ గుండాల:** మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 10వేల వేతనం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ గుండాల మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య కోరారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం ఫిక్సిడ్ వేతనాలు అందించి వారిని ఆదుకోవాలని, మోనూ ప్రకారం చార్జీలను పెంచి, పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులపై రాజకీయ నాయకుల వేధింపులు ఉండకుండా చూడాలని ఆయన కోరారు.

# సాగర్‌లో దోమల బెడద..

## ఇబ్బంది పడుతున్న ప్రజలు..



**ప్రజాపక్షం/నందికొండ:** పగలు రాత్రి తేడా లేకుండా నందికొండ మునిసిపాలిటీలో దోమలు విజృంభిస్తున్నాయి. దోమల నివారణకు నిత్యం ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నా ప్రయోజనం లేకుండా పోతుంది. స్థానికంగా ఉన్న మురికి కాలువలు, గుంతలు, నీటి నిల్వ కేంద్రాలు దోమల ఉత్పత్తికి నిలయాలుగా మారుతున్నాయి. దోమ కాటు ద్వారా వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు నిర్దేశిస్తున్నా అవి ఆచరణకు నోచుకోవడం లేదు. దోమ కుడితే వచ్చే వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అధికారులు పట్టించుకోవటం లేదు.దోమ కుడితే దద్దుర్లు వచ్చి ఒళ్లంతా దురదలు తగ్గడం లేదని, రాత్రి వేళల్లో కంటికి కునుకులేకుండా చేస్తున్నాయని రాత్రయితే చాలు దోమలు మరింత దాడి చేస్తున్నాయని పగలు, రాత్రి తేడాలేకుండా విజృంభిస్తున్నాయని దోమకాటుతో తరచూ తాము వ్యాధుల బారిన పడుతున్నామని వీటి నివారణకు వాడే మస్కిటో కాయిల్స్, క్రీమ్‌లు, మస్కిటో స్ప్రేలు, ఎలక్ట్రానిక్ పరికరాలు ఎన్ని వాడినా దోమలు పోవడం లేదని పైగా వీటి పొగ వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తు తున్నాయని స్థానిక ప్రజలు తమ బాధలను తెలియజేస్తున్నారు. సంబంధిత అధికారులు ఫాగింగ్ మిషన్ల ద్వారా దోమల మందు పొగ పెట్టాలని నీటి నిల్వల్లో దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్, సింథటిక్ స్ప్రే, డీడీటీ వంటి దోమల నివారణ మందులు మురికి గుంతల్లో పిచికారీ చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## శాంతియుత సమాజం కోసం కృషి చేయాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** శాంతి యుత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని వారి పాఠశాలలో బుధవారం జరిగిన 'వైట్ డే' (తెలుపు దినోత్సవం) సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజం శాంతియుతంగా ఉన్నపుడే మానవాళి దుఃఖాలకు దూరంగా ఉండగలుగుతారన్నారు. తెలుపు రంగు శాంతికి చిహ్నమని, శాంతిని కాపాడటం మన కర్తవ్యమని అన్నారు. శాంతి యుతమైన వాతావరణాలు లేకపోవడం కారణంగానే సమాజంలో హింస పెరిగిపోతుందన్నారు. శాంతి ఉన్న చోట మనిషి సుఖసంతోషాల మధ్య జీవనం సాగిస్తాడన్నారు. శాంతి మార్గం గాంధేయ మార్గమని, మనందరం దానిని పాటించాలని నరేందర్ అన్నారు. వైట్ డే పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు తెల్లని దుస్తులను ధరించారు. స్కూల్ ఆవరణను తెలుపు రంగు వస్తువులతో తీర్చిదిద్దారు. బెలూన్‌లు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పెద్ది పద్మ, నమ్ముల ఆనందకుమార్, బి.కన్నయ్య, షేక్ షమీం, ఎం.ధనలక్ష్మి , ఎస్.జ్యోతి, పి.స్వాతి, పి.రమాదేవి, ఎన్.మాధవి, జుబీదా, కె.మౌనిక, సిహెచ్ ప్రసన్న, ఎస్.కీర్తి, జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తిరుమలనాథ స్వామి

# కళ్యాణ మహోత్సవం





**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్ :** తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం మండలంలోని తూటిపేట గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు, స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని సాంప్రదాయ బద్ధంగా కన్నుల పండుగగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్యన నిర్వహించారు, స్వామివారి కళ్యాణానికి ఆలయ కమిటీ చైర్మన్ కల్లూరి పద్మ వెంకటేశ్వర రెడ్డి దంపతులు పట్టు వస్త్రలు సమర్పించారు, కళ్యాణ అనంతరం రెండు తెలుగు రాష్ట్రాల సాయి ఎడ్ల పందాల పోటీలను మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న స్వామివారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం ఆనవాయితిగా వస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ యాదవ్, కుందూరు వెంకటరెడ్డి, వెంపటి శ్రీను, ఆలయ వైస్ చైర్మన్ బిక్షం, హరి భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## బదిర విద్యార్థులకు అన్న వితరణ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల పరిధిలోని జోగ్య తండా వద్ద ఉన్న సోలిడార్ తెలంగాణ బదిరుల పాఠశాల విద్యార్థులకు బుధవారం యాదాద్రి ఇన్‌ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మిరాకిల్స్ టీం అధ్యక్షుడు జక్క విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో అన్న వితరణ కార్యక్రమం చేశారు. పాఠశాలోని 80 మంది విద్యార్థులకు రెండు పూటల భోజన వసతి కల్పించారు. అనంతరం విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తమ కంపెనీ తరపున ప్రతి నెల రెండు సార్లు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడతామని, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, దుప్పట్లు, యూనిఫాంలు కూడా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి ఇన్ ఫ్రా సభ్యులు రేణుక, సత్యనారాయణ, లక్ష్మ య్య, శ్రీనివాస్, నర్సింహా, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## 44 లక్షల రూపాయలు రికవర్ చేయాలి



**ప్రజాపక్షం/మర్రిగూడ:** శివన్నగూడ రైతు సేవ సహకార సంఘం కార్యాలయంలో 44 లక్షల రూపాయలు రికవర్ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కోశాధికారి బుర్ర శేఖర్ డిమాండ్ చేశారు. గత 40 సంవత్సరాల నుండి ఆ సొసైటీలో పనిచేస్తున్న ఉద్యోగి 32 లక్షలు పెరల్స్ లోను తీసుకోవడం జరిగిందని ఈ లోను తీసుకున్న సంవత్సరంలోపే కట్టాలి కానీ 2016 సంవత్సరంలో రిటైర్మెంట్ అయినా తర్వాత కూడా కట్టలేదు. మళ్లీ అదే సొసైటీలో విధులను నిర్వహిస్తూ మళ్లీ 12 లక్షలు పెరల్స్ లోను తీసుకోవడం జరిగిందని ఆరోపించారు. ఇదంతా పాలకమండలి అనుసంధానంలోనే జరుగుతుందన్నారు. మొత్తం 44 లక్షల రూపాయలని రికవరీ చేయించే బాధ్యత పాలకమండలదేనని లేనిపక్షంలో శివన్నగూడ రైతు సహకార సేవా సంఘం కార్యాలయం ముందు రైతులందరితో ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## విద్యార్థులకు పలకలు, నోటుబుక్కులు, పెన్సిల్స్ పంపిణీ



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని దామర భీమనపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం శ్రీ భూవి ప్రాపర్టీస్ వైస్ ప్రెసిడెంట్ కాసాని జానయ్య,జనరల్ మేనేజర్, రిటైర్డ్ ఎంఈఓ జటావత్ చంద్రుడు నాయక్ ఆధ్వర్యంలో పలకలు, బలపాలు, నోట్ బుక్కులు, పెన్సిల్స్ తదితర సామాగ్రిలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ నోటుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం,ఉపాధ్యాయులు వై.మంజులత,కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మానసిక నిపుణులతో కౌన్సిలింగ్ ఇవ్వాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మార్చి 5 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులు కలిగే నష్టాన్ని పోగొట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు అయిపోయేంతవరకు మానసిక నిపుణులచే కౌన్సిలింగ్ ఇప్పించి వారిలో ఉన్న భయాందోళనలను పోగొట్టాలని కోరుతూ నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో ఇంటర్మీడియట్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ జయప్రదను విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లిం గంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు దగ్గర పడుతున్న కొద్ది ఇంటర్ విద్యార్థుల్లో ఒత్తిడి పెరిగి భయంలో మానసికంగా కుంగిపోతున్నారని, విద్యార్థుల్లో మానసిక ఆందోళన తొలగించేందుకు మానసిక నిపుణులచే కౌన్సిలింగ్ ఇప్పించాలని అన్నారు. కార్యక్రమంలో బూర శ్రీనివాస్, బండి నరేష్, చంద్రమోహన్‌రాయ్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే అభివృద్ధి సాధ్యం



**ప్రజాపక్షం/చింతపల్లి:** ఏకాగ్రత గల చదువుతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నాంపల్లి సీఐ నవీన్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని గొడకొండ్ల వీటి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పిఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్టడీ మెటీరియల్‌ను సిఐ నవీన్ కుమార్ చేతుల మీదుగా అందించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నతి స్థానంలో స్థిరపడాలన్నారు. విద్యార్థి దశ నుండే సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన సుంకిశాల పరమేశ్ మరియు అతని తండ్రి సుంకిశాల యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తు రూ.25,000 ఆర్థిక సహాయాన్ని డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రూ.35,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వలిగొండ మాజి జెడ్పిటిసి వాకిటి పద్మ అనంత రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, మచ్చగిరి గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్, యాదవ సంఘం అధ్యక్షుడు కసిరబోయిన లింగయ్య, దమెర అంజయ్య, జకిడి మలరెడ్డి, సాయి రెడ్డి, బుర్ర శీను, బుర్ర శ్రీ శైలం, రెబస్ సత్తయ్య, మద్రి ముత్యాలు, చెమయ్య, చంద్రయ్య వేముల ఎటయ్య, కసిరబోయిన నరసింహ, కోలురి రామచంద్రం, కోలురి వినోద్, సిహెచ్ సీను, వేముల రమేష్, ఎర్ర సాయి, మాటురి మెగులయ, రెబస్ నరేష్, ఐలపాక స్వామి, కోపుల దాసు, నల సత్తయ్య, జినుకల మల్లేష్, బండ లింగ స్వామి, జకిడి శీను, భోగారం కిష్టయ్య, నరాల మాలయ్య సుల్తాను, షరిపు, జినుకల బాల నరసింహ, వేముల నరసింహ, పోలపాక బుర్ర శ్రీకర్, సుంకిశాల వెంకటేష్, నరసింహ, పోలపాక కూమర్, సాయిలు, బి.అంజయ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కంకణబద్ధులై పని చేయాలి




**ప్రజాపక్షం/భువనగిరి:** జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్‌లో ప్రతి కార్యకర్త కంకణబద్ధులై పని చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రబారి డా.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ భువనగిరి నియోజకవర్గ వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాల బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ ఎలక్షన్స్ అసెంబ్లీ కన్వీనర్ చందా మహేందర్ గుప్తా అధ్యక్షతన స్థానిక బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రబారి డా. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మేధావులంతా బిజెపి వైపే ఉన్నారని ఎమ్మెల్సీలో కూడా మన అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి తప్పకుండా విజయం సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ వైపు మేధావులందరూ ఉన్నారు. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చాలామంది మధ్యతరగతి వాళ్లకు అనుగుణంగా రావడం సంతోషకరంగా ఉందని తెలిపారు. చాలామంది ఉపాధ్యాయులు తనతో అన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ భువనగిరి అసెంబ్లీ ప్రబారి ఒట్టు పెల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తలకు మార్గానిదేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ డా॥ బూర నర్సయ్య గౌడ్, గూడూరు నారాయణరెడ్డి, పోతంశెట్టి రవీందర్, సిఎన్ రెడ్డి, పడమటి జగన్మోహన్ రెడ్డి, నల్ల నర్సింగ్ రావు, మాయ దశరథ, ఎలె చంద్రశేఖర్, డిఎల్ఎన్ గౌడ్, వైజయంతి, పట్నం కపిల్, కృష్ణ, సుదర్శన్, సురేష్, ప్రభాకర్, శైలేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బండారు ప్రకాశ్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేత

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన ఆరోపణలతో గతంలో ఆపార్టీ నుండి సస్పెన్షన్‌కు గురైన బండారు ప్రకాష్ రెడ్డిని తిరిగి పార్టీలో చేర్చుకుంటూ సస్పెన్షన్ ఎత్తివేస్తున్నట్లు బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుమార్ రెడ్డి పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పార్టీ కార్యకర్తలతో చర్చించిన అనంతరం విలేకరులతో చెప్పారు. మరోసారి పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించొద్దని హెచ్చరిస్తూ పార్టీ గెలుపు కోసం విధేయుడిగా క్రమశిక్షణకు లోబడి పనిచేయాలని సూచిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ నుంచి బహిష్కరించబడిన ఆయన పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. పార్టీ కీలక ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పార్టీ అభిమానులు అందరూ కలిసికట్టుగా సమన్వయం చేస్తూ ఒకరికొకరు ప్రోత్సహించుకుంటూ పార్టీ బలోపేతం కోసం ప్రభుత్వ సంక్షేమాలను ప్రజల వద్దకు చేరవేసేందుకు కృషి చేయాలని హితువు పలికారు.



## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆన్‌లైన్ సెంటర్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో వెలువర్తి రోడ్డులో శ్రీవిద్య ఆన్లైన్ కేంద్రాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకుడు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి దరఖాస్తు కోసం వెళ్లిన లబ్ధిదారుల వద్ద ఒక్కొక్కరి చొప్పున రూ.800 తీసుకుంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని అతనిపై జిల్లా స్థాయి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. ఈ రకంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆన్లైన్ నిర్వాహకుల పట్ల ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమని అధికారుల లాలూచీ వ్యవహారం మానుకోవాలని కోరారు. అక్రమంగా వసూలు చేసిన డబ్బులకు కనీసం రసీదు కూడా ఇవ్వడం లేదని అమాయక ప్రజల దగ్గర అక్రమ వసూళ్లు పాల్పడడం చాలా రోజుల నుంచి జరుగుతున్నట్లుగా ఉందని వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో అతనిపై లాలూచిగా వ్యవహరించే అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని అధికారులను హెచ్చరించారు.






## మండల విద్యుత్ ఎఇగా సుదర్శన్


**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూర్ మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఎన్.సుదర్శన్ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సుదర్శన్‌కు సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోటకొండూర్ సెక్షన్ స్టాఫ్, టౌన్ లైన్మెన్ సత్తయ్య, కృష్ణా రెడ్డి, బాలరాజు, ఏఎల్ఎం రమేష్, శ్రీదర్, మహేష్, నరేష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు అధిక స్థానాలు ఖాయం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీకి అధిక స్థానాలు రావడం ఖాయమని కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు బట్టె సంతోష్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లా డుతూ సంక్షేమ పథకాలు, ప్రజా పాలనపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మకూడదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలల్లోనే అన్ని పథకాలను అమలు చేసి పేదలను ఆదుకుందన్నారు. రైతుభరోసా, రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు వంటి అనే పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.

## కోళ్లకు బర్డ్‌ఫ్లూ తనిఖీలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కోళ్లకు బర్డ్‌ఫ్లూ వైరస్ నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో కోళ్ల ఫారాలను పశుసంవర్ధకశాఖ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని అవంతీంపురం, సుబ్బారెడ్డిగూడెం, రాయినిపాలెం గ్రామాల్లో కోళ్ల ఫారాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధకశాఖ అధికారిణి దుర్గారమాదేవి మాట్లాడుతూ బర్డ్‌ఫ్లూ కారణంగా కొన్ని రాష్ట్రాల్లో కోళ్లు అధికంగా చనిపోతున్నాయని, ఈ వైరస్ ముఖ్యంగా వలస పక్షుల వల్ల వస్తుందన్నారు. అయితే కోళ్లు వైరస్ ప్రభావం వల్ల చనిపోతే వాటిని పూడ్చిపెట్టాలన్నారు. లేదంటే ఈ వ్యాది విస్తృతంగా వ్యాపిస్తుందన్నారు. అయితే ఎక్కువ ఉష్ణోగ్రత వల్ల ఈ వ్యాది సంక్రమించదని, పూర్తిగా ఉడికించిన గుడ్లు, వంద డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ఉడికించిన మాంసం తింటే ఎలాంటి అనారోగ్యం రాదని ఆమె అన్నారు.

## పాఠశాలకు సౌండ్ సిస్టమ్ బహూకరణ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కొత్త శోభారాణి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు కోడలు కొత్త సద్దార్థ మల్లికలు 12 వేల విలువ కలిగిన సౌండ్ సిస్టమ్‌ను పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు బహూకరించారు. బుధవారం ఆ సౌండ్ సిస్టమ్‌ను పాఠశాల నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి చేతులు మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రదకి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పీడీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలపై అధికారులకు శిక్షణ



ప్రజాపక్షం/యాదాద్రి : యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికలకు (ఆర్డినరీ ఎన్నికలు 2025) సంబంధించి స్టేజ్ 1, స్టేజ్ 2కు సంబంధించిన ఎన్నికల అధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి టి.నాగిరెడ్డి పాల్గొని ఎన్నికల్లో స్టేజ్ 1, స్టేజ్ 2 యొక్క పాత్ర అనేది చాలా కీలకమైనదని అన్ని ఎన్నికలలో చాలా కీలకమైనది స్టేజ్ 1, స్టేజ్ 2 అని వివరించారు. శిక్షణ కార్యక్రమం ఉద్దేశిస్తూ జిల్లా విద్యా శాఖ అధికారి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఎంటి (ఎంఓటి) మాస్టర్ ట్రైనర్స్ కడారి నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి, చిత్ర రంజన్, అశోక్, నరేందర్ రెడ్డి, తడక రాజు, స్టేజ్1, స్టేజ్ 2 అధికారులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరంపై దాడులు



ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్): మండలంలోని నూర్జాన్‌పేట గుట్టల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాటు సారాయి తయారు చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ కస్తాల గోపికృష్ణ తన సిబ్బందితో బుధవారం దాడులు నిర్వహించారు. తెల్లబెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. నాటుసారాయి తయారు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా సారాయి తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గుట్టలో నిరంతరం తనిఖీలు చేస్తామన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## నిత్యావసర సరుకులు అందజేత



ప్రజాపక్షం/మునగాల: మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన చింత సైదులు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తి దగ్ధమై నిరాశ్రయులయ్యారని దీంతో స్పందించిన శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. చింత సైదులు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, అంతే గాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ యూత్ సభ్యులు పోతుగంటి వెంకటేశ్వర్లు, గోవర్ధన్, నాగేశ్వరరావు, అండె సొంబయ్య, బిట్టు వెంకటేశ్వర్లు, సురేష్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నానికి పాల్పడ్డ యువకుడు అరెస్ట్

రిమాండ్‌కు తరలింపు
హుజూర్‌నగర్ ఎస్ఐ ముత్తయ్య



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో యువతిపై పెట్రోల్ పోసి హత్య చేసేందుకు ప్రయత్నించిన యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో హుజూర్‌నగర్ ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా బోనకల్ మండలం మొటమర్రి గ్రామానికి చెందిన సుందర్ ప్రమోద్ కుమార్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన ఒక యువతిని కొంత కాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. కాగా ఆయువతి మూడు నెలల నుండి హుజూర్‌నగర్ పట్టణంలోని తన మేనమామ ఇంట్లో ఉంటూ ఒక ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తుంది. కాగా సోమవారం మధ్యాహ్నం 2:30 సమయంలో సుందర్ ప్రమోద్ కుమార్ ఆయువతికి ఫోన్ చేసి మాట్లాడాలని కోరగా, ఆమె ఆఫీస్ నుండి బయటకు వచ్చింది. ఈ క్రమంలో తనను ఎందుకు ప్రేమించడంలేదని ఆమెతో గొడవపడి వెంట తెచ్చుకున్న బాటిల్‌లోని పెట్రోల్‌ను ఆమెపై పోసి హత్యాయత్నానికి పాల్పడినట్లుగా తెలిపారు. ఈ సంఘటనపై వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని నిందితుడి నుండి ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్, పెట్రోల్ బాటిల్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ బలరాం రెడ్డి, కానిస్టేబుల్స్ సురేందర్,చలపతిలు ఉన్నారు.

# ముగిసిన గోశాల పూజలు



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీ షిర్డి సాయిబాబా దేవాలయంలో గోశాల ప్రారంభం సందర్భంగా గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న పూజలు బుధవారంతో ముగిశాయి. వేద పండితులు గుడూరి గోపికృష్ణ ఆధ్వర్యంలో నిత్యార్చన, సంపుటిత శ్రీ సూక్త సహిత లక్ష్మి హోమం, సుదర్శన హోమం, శాంతి హోమం, ప్రాయచిత్తహోమం, జయాదిహోమం, మహామంగళపూర్ణాహుతితో పాటు వృషభ గోమాత కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం కలశ ఉద్వాసన, అవభృదస్నానం, మహాఆశీర్వచనం నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి దంపతులు, ఆలయ చైర్మన్ కర్నాటి రవి కుమార్, ప్రధాన కార్యదర్శి మన్నెం సదాశివ రెడ్డి, కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్, వేదపండితులు బ్రహ్మశ్రీ నోరి నారాయణమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరోత్తంరెడ్డిని గెలిపించాలి



భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు
సంకినేని వెంకటేశ్వర్ రావు

ప్రజాపక్షం/సూర్యాపేట: నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా బలపర్చిన అభ్యర్థి పులి సరోత్తంరెడ్డిని గెలిపించాలని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావు కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సర్వోత్తంరెడ్డి గెలుపు కోసం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో పని విభజన చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. భాజపా అభ్యర్థి ఉపాధ్యాయ సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నారని చెప్పారు. ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, కర్నాటి కిషన్, చల్లమల్ల నర్సింహ్మ, వీరేందర్, పల్స మల్సూర్ పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా తులసీరామ్ నాయక్



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవ కమిటీ హుజూర్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్‌గా మఠంపల్లి మండలానికి చెందిన బానోత తులసీరామ్ నాయక్,కో కన్వీనర్ గా పట్టణానికి చెందిన తేజావత్ సైదులు నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బుధవారం హుజూర్‌నగర్ లోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎమ్. నాగార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు,గిరిజన నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన నాయకులు భూక్యా మంజీ నాయక్ మాట్లాడుతూ గిరిజన జాతి ఆరాధ్య దైవం సంత్‌సేవాలాల్ 186వ జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజనులు పెద్ద ఎత్తున హాజరై సంత్ సేవాలాల్ జయంతి వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు మంగ, కవిత, కమలాకర్, జ్యోతి, సురేందర్ రెడ్డి, ఎమ్‌పిడీఓ పిండిప్రోలు లావణ్య, గిరిజన నాయకులు ధరావత్ నవీన్ నాయక్, మాలోతు భీముడు నాయక్,తేజావత్ రవినాయక్, ధరావత్ రాజానాయక్, భూక్యా నగేష్ రాథోడ్, రమావత్ నరి నాయక్, గుగులోతు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు జాతరకు రండి



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండలం దురాజ్‌పల్లిలో అంగరంగ వైభవంగా జరగనున్న లింగమంతుల(పెద్దగట్టు)జాతరకు రావాలని కోరుతూ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ గౌడ్‌ను, చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు స్వామినాయుడులను హైదరాబాద్‌లోని వారి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికలను అందజేయడం జరిగిందని జనసేన పార్టీ, చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు సైదులు యాదవ్, షేక్ హసన్‌మియాలు తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన శంకర్ గౌడ్, స్వామి నాయుడు స్వామివారి దర్శనానికి వస్తామని తమతో చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భరత్, సుదర్శన్ మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణం



ప్రజాపక్షం/మోతె: మండలంలోని సిరికొండ గ్రామంలో బుధవారం శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు నర్సింహాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దామిడి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, నాయకులు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు, సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, మాజీ డిసిసి డైరెక్టర్ నూకల మధుసూదన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కొండపల్లి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజారోహణం



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పట్టణ శివారులో స్వయంభుగా వెలసిన ఫణిగిరి సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ధ్వజారోహణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మొదట విశ్వక్సేన ఆరాధన,ఆలయ శుద్ధి వంటి కార్యక్రమాలు జరిగాయి. తదనంతరం ధ్వజపటాన్ని ధ్వజస్తంభానికి అలంకరించి పూజలు చేశారు. ఈనెల 15వ తేదీ వరకు స్వామివారికి విశేషమైన పూజాకార్యక్రమాలు జరుగుతాయని ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. సంతానం లేని దంపతులకు గరుడ ఆళ్వార్లకు నివేదించిన ప్రసాదాన్ని దంపతులకు అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు,స్థానాచార్యులు,మహిళలు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన దుకాణాలు తొలగింపు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రోడ్డును ఆక్ర మించి పెట్టిన దుకాణాలు, తోపుడుబండ్లను ఖమ్మం కార్పోరేషన్ అధికారులు తొలగిం చారు. బుధవారం కార్పోరేషన్ అధికారులు, డిఆర్ఎఫ్ సిబ్బంది ఖమ్మం నగరంలోని ఎన్ టిఆర్ సర్కిల్ నుంచి ఐటి హబ్ వరకు, ఐటి హబ్ నుంచి రోటరీ నగర్ వరకు రోడ్డును ఆక్రమించి పెట్టిన దుకాణాలను పండ్లు, కూరగాయల వ్యాపారుల తోపుడుబండ్లను తొలగించారు. రోడ్డును ఆక్రమించి బడ్డీ కొట్లు, తోపుడు బండ్లు పెట్టడం వల్ల వాహన దారులకు ఇబ్బందులతో పాటు ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని రోడ్లపై ఎవరు విక్ర యాలు జరపరాదని అధికారులు సూచిం చారు.

## ఆర్ఎస్ఎస్ చీఫ్‌ను దేశం నుంచి బహిష్కరించాలి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు దేశ పౌరులను కించపరిచేవిధంగా ఉన్నాయని ఆయన్ను దేశం నుంచి బహిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఉదయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మోహన్ భగవత్ వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశ పౌరులను కించపరిచేవిధంగా ఉన్నాయన్నారు. వెంటనే దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోహన్ భగవత్‌పై దేశద్రోహ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పఠాన్, యశ్వంత్, సంజయ్, దినేష్, గణేష్, నిష్కృష, రఫీ, అజయ్, ఆరిఫ్, ఫయాజ్, నజీర్ పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రిని నియమించాలి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రిని నియమించి విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని పిడిఎ స్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. బుధవారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో పిడిఎస్‌యు ఖమ్మంజిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయినా నేటి వరకు విద్యాశాఖ మంత్రిని నియమించకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని వారు ఆరోపించారు. విద్యా రంగాన్ని అభి వృద్ధి చేస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ విద్యారంగాన్ని పూర్తిగా వది లేసిందన్నారు. పేద విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడు దల చేయకుండా కాలయాపన చేయడం వల్ల విద్యార్థులు కళాశాల యాజమాన్యాల ద్వారా అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. వెంటనే ఫీజు రీయంబర్స్ మెంట్, పెండింగ్ ఫీజులను వెంటనే విడు దల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్‌యు జిల్లా నాయకులు వినయ్, పృథ్వీ, సాధిక్, సందీప్, యశ్వంత్, వెంకటేష్, అశోక్, ప్రసాద్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతాం



**ప్రజాపక్షం/దేవరకొండ:** ఎస్ఎఫ్ఐ మండల మహాసభ బుధవారం దేవరకొండ పట్టణంలో జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్యదర్శి బుడిగ వెంక టేష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చంద ంగా ఉందని, విద్యార్థులకు అందాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు జీవితాలతో చెలగాటం ఆడుతూ విద్యార్థులపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాకముందు రేవంత్‌రెడ్డి సర్కార్ విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పి కనీసం ఇంత వరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటా యించకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో మద్యం శాఖ మంత్రి ఉన్నాడు కానీ విద్యా శాఖ మంత్రి మాత్రం లేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఈనెల 19, 20 తేదిలలో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా మహ సభలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమ స్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొ ందించడం కోసం పట్టణ కేంద్రంలో జరిగే 45వ మహాసభ లను జయప్రదం చేయాలని అన్నారు. అనంతరం నూతన మండల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు 18 మందితో కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చరణ్, కార్యదర్శి రాజేష్, డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రమీల, అంజలి, అఖిల, సంతోష్, తరుణ్, దత్తు, మునేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పున్న లింగయ్య, పులిజాల శ్రీనివాస్



**ప్రజాపక్షం/డిండి:** పద్మశాలి సంఘం డిండి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పున్న లింగమయ్య, పులి జాల శ్రీనివాస్‌లను పద్మశాలి సంఘం సమావేశంలో ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు మురళి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శిరం దాసు కృష్ణయ్య, జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ హాజరై నియామక పత్రాలను అందజేశారు. అనంతరం డిండి పద్మశాలి సంఘం నాయకులు వారిని సన్మానించారు. ఈ సందర్భంగా బుధవారం నూతనంగా ఎన్నికైన పున్న లింగ మయ్య, శ్రీనివాసులు మాట్లాడుతూ పద్మశాలిల ఆత్మ గౌర వంకై, హక్కుల సాధన కోసం పోరాటం చేసేందుకు పద్మ శాలిలను సమాయత్తం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ కార్యదర్శి గుర్రం రాములు, డిండి పట్టణ అధ్యోలు మునగపాటి శ్రీను, దినేష్, రాకేష్, గణేష్, యాదగిరి, రమేష్, బిక్షపతి, సైదులు, రవి, అనిల్, పృధ్వి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ





**ప్రజాపక్షం/చండూరు:** లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట 320ఈ రీజీన్4ఆర్‌సి గుడుపూరి వెంకటేశ్వర్ రావు సహకారంతో బుధవారం రోజున చండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే 100 మంది 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగ పడే ప్యాడ్స్ ,పెన్నులు ,డిక్షనరీ స్కేల్ ను పంపిణీ చేశారు. అనంతరం బంగారిగడ్డలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల శారీరక మాన సిక ధృడత్వం కొరకు క్రీడా సామాగ్రిని పిఎంజె ఎఫ్ లయన్ మదన్ మోహన్ రేపాల చేతల మీదుగా అంద జేసి అనంతరం యువత సాధికారిత అంశంపై విద్యార్థు లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆర్సీ రీజియన్ చైర్‌పర్సన్ గద్దం ప్రదీప్ కుమార్ , లైన్స్ క్లబ్ ఆఫ్ ప్రెసిడెంట్ చండూరు సేవా సంగు జాన య్య, కార్యదర్శి లతీఫ్ పాషా, ట్రెజరర్ ఏనుగు వెంకట్ రెడ్డి, లవ కుమార్ , నాగరాజు, నెల్లూరి శ్రీనివాస్ , జగదీష్ ,లైన్ పెద్దలు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసం తి, రామలింగయ్య , ఉపాధ్యాయులు సుధీర్ ,చందు తదిత రులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి 38వ బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/దేవరకొండ:** మార్చి 2 నుండి 6 వరకు డిండి మండలంలోని దాసరి నెమలిపూర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమా వత్ రవీంద్రకుమార్ తెలిపారు. బుధవారం దాసరి నెమలి పూర్ గ్రామంలో నిర్వహించే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 38వ బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను రవీంద్రకుమార్ ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు భక్తి భవాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రం, గంగిడి నరేందర్‌రెడ్డి, గంగిడి కొండల్‌రెడ్డి, పనునూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మీసేవా కేంద్రాల ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** నియోజకవర్గ కేంద్రంతో పాటు నాగారం, జాజిరెడ్డిగూడెం, తిరుమలగిరి మండలాల్లోని మీ సేవా కేంద్రాలను బుధవారం ఈడిఎం ఎండి గఫూర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపా లన, గ్రామ సభల్లో రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల జారీ, కుటుంబ సభ్యుల చేరికలకు దరఖాస్తులను స్వీకరించిందన్నారు. కార్డుల్లో ఉన్న తప్పులను సరి చేసుకోవడంతో పాటు కొత్త వారి పేర్లను నమోదు, నూతన కార్డుల జారీకి దరఖాస్తులు చేసుకోవా లన్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఈ అవకాశం ఉందని చెప్పారు. మీసేవా నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారమే దరఖాస్తుదారుల నుండి ఫీజు తీసుకోవాలన్నారు. ఎక్కువ డబ్బులు తీసుకున్నట్లు తమకు ఫిర్యాదులు అందితే చర్యలు తీసుకుంటామన్నారు.

## సాంస్కృతిక మహాప్రదర్శనను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ఎస్‌సి వర్గీకరణ రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని మా వాటా మాకు ఇవ్వాలని లక్ష డప్పులు, వేల గొంతులతో జరిగే సాంస్కృతిక ప్రదర్శనను మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు యడవెల్లి అరుణ్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పెంచికల్ దిన్నె గ్రామంలో లక్ష డప్పులు.. వేల గొంతుకల సన్నాహక సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దండోరా ఉద్యమ చరిత్ర ప్రతి ఒక్కరికి వివరించి మాదిగ బిడ్డగా పుట్టిన వారు డాక్ట రైనా.. యాక్టరైనా.. టీచరైనా సంకలో డప్పు వేసుకొని ప్రదర్శ నకు తరలి రావాలన్నారు. ప్రభుత్వం రిజర్వేషన్‌ను అమలు చేసి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వీరస్వామి మాదిగ, మల్లయ్య మాదిగ, చంద్రయ్య మాదిగ, నరేష్ మాదిగ, సునీల్ మాదిగ, సైదులు మాదిగ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ మండల పరిధిలోని కమ లాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు అనుపటి లక్ష్మయ్య, నర్ర వెంకటయ్య, మాచర్ల శ్రీనివాస్, నర్ర శోభన్‌బాబులతో పాటు 20 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యక ర్తలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంఎల్ఏ బాలునాయక్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కె ట్ కమిటి చైర్మన్ ముక్కమళ్ళ వెంకటయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి జీవన్‌రెడ్డి, లీల రవికాంత్, టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికే షన్ జిల్లా కన్వీనర్ నర్ర బాలు, మాజీ సర్పంచ్‌లు సత్యం, నరీయ, శంకర్, మాజీ ఎంపిటిసి బిక్కు, మాజీ ఉప సర్పంచ్ పద్మయాదయ్య, మధు, కోటి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి చరణ్, నర్సింహా, కృష్ణ, శ్రీను, కిషోర్, వినోద్, విశ్వేశ్వర్, ప్రశాంత్, శ్రీను, పెద్దయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

# విజయవంతమైన టాలెంట్ టెస్ట్

**-అన్ని మండలాల్లోనూ పరీక్షకు హాజరైన విద్యార్థులు**
**-విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు తెలిపిన పుల్లయ్య**





**ప్రజాపక్షం/ఖమ్మం :** జిల్లా విద్యాశాఖ సహకారంతో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ బుధవారం నిర్వహించిన పదవ తరగతి ప్రతిభా పాటవ పరీక్ష విజయవంతమైంది. ఖమ్మంజిల్లాలోని 21 మండలాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించారు. ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థుల చొప్పున మండల స్థాయి పరీక్షకు హాజరయ్యారు. బుధవారం మండల స్థాయిలో ఫలితాలను వెల్లడించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందించగా పరీక్షకు హాజరైన ప్రతి ఒక్కరికి ధృవ పత్రాలను అందజేశారు. 21 మండలాల్లో సుమారు 500 మంది హాజరైనట్లు సమాచారం.

**సహకరించిన అందరికి ధన్యవాదాలు...**

జిల్లా వ్యాప్తంగా పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు నిర్వహించిన పదవ తరగతి ప్రతిభా పాటవ పరీక్ష విజయవంతమైందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ట్రస్టు అధ్యక్షులు పరిశ పుల్లయ్య ధన్యవాదాలు తెలియజేశారు. ఖమ్మం అర్బన్ మండలానికి సంబంధించి మండల స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష నగరంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జరిగింది. నగరంలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రాతినిథ్యం వహిస్తూ 30 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి స్థానిక ఎంఈవో కెవి శైలజలక్ష్మి తో కలిసి పుల్లయ్య బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్య ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వరుసగా రెండో ఏడాది కూడా మండల స్థాయి పరీక్ష విజయవంతమైందన్నారు. బహుముఖ రంగాలకు సంబంధించిన వివిధ పోటీ పరీక్షలకు హాజరు కావడం ద్వారా విద్యార్థుల్లో ప్రతిభ పెరగడంతో పాటు మనోధైర్యం కలుగుతుందని తద్వారా ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా మండల విద్యాశాఖాధికారులు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పరీక్ష నిర్వహణలో పాల్గొన్నారు.

# ప్రతిభే భవితకు గీటురాయి

**-ఎంఈవో కెవి శైలజలక్ష్మి**
**-పిఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** విద్యార్థుల నేటి ప్రతిభే వారి బంగారు భవిష్యత్తుకు పునాది అని ఖమ్మం అర్బన్ మండల విద్యాధికారిణి కెవి శైలజలక్ష్మి తెలిపారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం నగరంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఖమ్మం అర్బన్, మండల స్థాయిలో నిర్వహించిన ప్రతిభా పాటవ పరీక్షను ఎంఈవో శైలజలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి పరీక్షల్లో విద్యార్థులు పాల్గొనడం వల్ల వారిలో ప్రతిభను నిరూపించుకోవడంతో పాటు పరీక్షల పట్ల ఉన్న ఒత్తిడిని తగ్గించుకోవచ్చునని తెలిపారు. విద్యార్థుల కోసం పిఎస్ఆర్ ట్రస్టు ఇటువంటి పరీక్షలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రతిభా పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను ఎంఈవో శైలజలక్ష్మి, ట్రస్టు ఛైర్మన్ పరిశ పుల్లయ్య అందజేశారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం బల్లేపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన చందా భావన, ద్వితీయ స్థానం మోమినాన్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన కె. రోషిణి, తృతీయ స్థానం మోమినాన్ పాఠశాలకు చెందిన ఎండి అయేషా పర్వీన్ సాధించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రఘునాథపాలెం మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌ను రఘునాథపాలెం ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పరీక్షల్లో మొదటి స్థానం కోయచలక పాఠశాలకు చెందిన కె. ఓంశ్రీనాథ్, ద్వితీయ స్థానం రఘునాథపాలెం పాఠశాలకు చెందిన సాకేత్, తృతీయ స్థానం రఘునాథపాలెం పాఠశాలకు చెందిన డి. యోగిత సాధించారు.ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థుల చొప్పున మండల స్థాయి పరీక్షలకు హాజరయ్యారు. మండల స్థాయిలో విజయం సాధించిన ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్‌లో పాల్గొననున్నారు.

# గిరిజన మ్యూజియం పరిసరాలు ఆకట్టుకునేలా ఉండాలి




**ప్రజాపక్షం/భద్రాచలం :** ఐటిడిఏ ప్రాంగణంలో అన్ని హంగులతో సిద్ధమవుతున్న గిరిజన మ్యూజియం చూపరులను ఆకట్టుకునేలా ఉండాలని ఐటిడిఏ ప్రాజక్టు అధికారి బి రాహుల్ అన్నారు. బుధవారం ఆయన మ్యూజియం కమిటీ సభ్యులతో కలిసి మ్యూజియం పరిసరాల్లో ఏర్పాటు చేసిన వివిధ రకాల పూలు, ఫోకేజ్,పచ్చని చెట్లు, పలు భంగిమల్లో తయారు చేసిన కళాకృత్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ ప్లాంటేషన్ కోసం తీసుకొచ్చిన పూలచెట్లను సెల్ఫీ పాయింట్‌తో పాటు మంచెనిర్మాణం చేపట్టిన గుడిసెల ముందు అందంగా అమర్చాలన్నారు. అదే విధంగా బోటింగ్ చేసే ప్రదేశంలో రక్షణ కోసం సరిహద్దు గోడను చేపట్టాలన్నారు. సందర్శకులు కూర్చికుని బోటింగ్ తిలకించేందుకు వెదురుతో తయారు చేసిన డైనింగ్ థ్నింగ్, కుర్చీలు సిద్ధం చేయాలన్నారు. గిరిజన రైతులు, గిరిజన పద్ధతులు, వ్యవసాయ పనిముట్లు, జీవనవిధానాలు, సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన పెయింటింగ్స్ 15 రోజులో పూర్తి చేయాలన్నారు. బాక్స్ క్రికెట్ కోసం ఏర్పాటు చేసిన గ్రౌండ్ నిర్మాణ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ డేవిడ్ రాజ్, ఇఇ చంద్రశేఖర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు ఉదయ్, హరీష్, శ్రీనివాస్, వీరస్వామి, సరస్వతి పాల్గొన్నారు.

# 20న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 వాగ్దానాలను 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20న హైదరాబాద్‌లో నిర్వహించే భారీ నిరసన ప్రదర్శన, సభకు ప్రజలు భారీ ఎత్తున కదిలి జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కొక్కు సారంగపాణి, బట్టు ప్రసాద్, డివిజన్ నాయకులు మెస్సు గోపాల్, బత్తిని సత్యంలు పిలుపునిచ్చారు. బుధవారం ఆళ్లపల్లి మండల పరిధిలోని లక్ష్మీపురం, ఇప్పనపల్లిలో నిర్వహించిన ప్రచార గ్రూప్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పేదలందరికి పక్కా గృహాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, వైద్య సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు పూనెం లక్ష్మణ్, పూనెం మంగ, పూణెం బక్కయ్య, కుంజ రామారావు, ఈసం ఎల్లన్న, గొగ్గల బొజ్జన్న, గొగ్గల బాబు, ఈసం అప్పారావు, గొగ్గల రమణ, గొగ్గల సమ్మక్క, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్లపై ట్రాక్టర్లను ఫుల్ వీల్స్‌తో తిరగనీయొద్దు

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం**



**ప్రజాపక్షం/తల్లాడ :** రోడ్లపై ట్రాక్టర్లు ఫుల్ వీల్స్‌తో తిరగనీయొద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎక్కడైనా రోడ్లపై ఫుల్ వీల్స్‌తో ట్రాక్టర్లు కనపడితే వాటిపై చర్యలు తీసుకోవాలని తల్లాడ ఎస్ఐ కొండలరావును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. బుధవారం తల్లాడలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రోడ్లు వేస్తున్నా ట్రాక్టర్లు ఫుల్ వీల్స్‌తో తిరగడం వల్ల పాడైపోతున్నాయన్నారు. తల్లాడలో రోడ్లపై నీళ్లు కనిపించవద్దని ఎంపిడివోకు సూచించారు. అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. తల్లాడలో శాంతిభద్రతల గురించి ఎస్ఐ కొండలరావును అడిగి తెలుసుకున్నారు.

# ల్యాబ్‌ను సందర్శించిన బేబీమూన్ విద్యార్థులు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని బేబీమూన్ పాఠశాల విద్యార్థులు భూగర్భజల శాఖ ల్యాబ్‌ను సందర్శించారు. బుధవారం బేబీమూన్ పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా భూగర్భ జల శాఖ ల్యాబ్‌ను సందర్శించి అక్కడ వివిధ రకాల పరీక్షలను పరిశీలించారు. నీటి సాంద్రత, నీటిలోని లవణాల స్థాయి, ఫ్లోరిస్, పిహెచ్ విలువలు పలు అంశాలను ల్యాబ్‌లో ఏవిధంగా పరీక్షస్తారు, విశ్లేషిస్తారు అనేది సైంటిస్టులు విద్యార్థులకు వివరించారు. జల సంరక్షణ, కాలుష్యం వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంకుడు గుంతల ప్రాముఖ్యత, భవిష్యత్తులో నీటి ఆదా వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో పరీక్షలు చేయించి క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించేలా ల్యాబ్‌కు తీసుకు వచ్చిన పాఠశాల యజమాన్యాన్ని సైంటిస్టులు అభినందించారు.

# పోలింగ్ స్టేషన్‌ల పరిశీలన



**ప్రజాపక్షం/చింతకాని :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పోలింగ్ కేంద్రాలని సిద్ధం చేసినట్లు ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో శ్రీనివాసరావు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 41,673 మంది ఓటర్లు ఉండగా పురుషులు 19,979 మంది, మహిళలు 21694 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఎంపీటీసీ స్థానాలు 14 ఉన్నాయని వీటి ఎన్నికల కోసం 86 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నోటిఫికేషన్ ఎప్పుడొచ్చినా మండలంలో శాంతి యూతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టైపిస్టు మీరా, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి




**ప్రజాపక్షం/చింతకాని :** విద్యార్థులు పట్టుదలతో చదివి పదోతరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని చింతకాని ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. బుధవారం ప్రొద్దుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో పదోతరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేసిన అనంతరం ప్రత్యేక తరగతుల నిర్వహణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో పలువురి చేరిక



**ప్రజాపక్షం/వైరా:** వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సమక్షంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో ఫణితి సురేష్, పెరుగు ప్రసాద్ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాందాస్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన కొత్త వారు, పాత వారందరూ కలిసి ఇబ్బందులు లేకుండా ప్రయాణం చేయాలని భవిష్యత్తులో జరిగే వైరా మున్సిపాలిటీలో ఎన్నికల్లో, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, పొదిల హరినాథ్,కట్ల సంతోష్, బోళ్ళ గంగారావు, పాలేటి నర్సింహారావు, కట్ల సాయికుమార్, కంభంపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో రోడ్ల పక్కన ఆక్రమణలు తొలగింపు

-ప్రజాపక్షం కథనానికి స్పందన
-జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు
తొలగింపులు : కమీషనర్ చింతా వేణు







వైరా మున్సిపాలిటీలో పుట్‌పాత్ ఎక్కడ..?

ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీలో రోడ్లు వెంబడి డ్రైనేజీలు దాటి ముందుకు వచ్చి రోడ్లను ఆక్రమించుకొని వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేసిన వాటిని బుధవారం వైరా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు మున్సిపాల్ సిబ్బందితో కలిసి ఖమ్మం రోడ్ల వెంబడి ఆక్రమణలు తొలగించడం ప్రారంభించారు. ప్రజాపక్షం దినపత్రికలో వైరా మున్సిపాలిటీలో పుట్‌పాత్ ఎక్కడ అనే కథనాలను ప్రచురించడం జరిగింది. ఈ కథనాలకు స్పందించిన అధికారులు రోడ్ల వెంబడి పుట్‌పాత్ ఆక్రమణలను తొలగించడం ప్రారంభించారు. తొలిరోజు మున్సిపాలిటీ కార్యాలయం నుండి ఖమ్మం రోడ్డులో ఆక్రమణలు తొలగించడం ప్రారంభించారు. అదేవిధంగా మధిర రోడ్డులో కూడారోడ్డుప్రక్కనడ్రైనేజిదాటినఆక్రమణలనుకూడాతొలగించనున్నారు.

**జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు తొలగింపులు : కమీషనర్ చింతా వేణు**

వైరా మున్సిపాలిఇటీ పరిధిలోని రోడ్ల వెంబడి డ్రైనేజీ దాటి ఆక్రమంచుకున్న వ్యాపార సముదాయాలను రోడ్లపై పెట్టిన బోర్డులను జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ వైరా మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి శ్రీజ ఆదేశాల మేరకు మున్సిపాల్ సిబ్బందితో కలిసి పుట్‌పాత్ ఆక్రమణలను తొలగించడం ప్రారంభం చేయడం జరిగిందని వైరా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు అన్నారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేవిధంగా డ్రైనేజీలు దాటి పెట్టిన వ్యాపార సముదాయాలకు సంబంధించిన వస్తువులను బోర్డులను తొలగించడంతో పాటు వేసిన రేకులను కూడా తొలగించడం జరుగుతుందని ప్రజలు దీనికి సహకరించాలని తెలిపారు. ఎందుకంటే వాహనాల రద్దీ విపరీతంగా ఉంది. రోడ్డు ప్రక్కన నడవాలంటే సరైన సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. వ్యాపార నిర్వాహకులు డ్రైనేజీలు దాటి వ్యాపార సముదాయాలకు సంబంధించిన వస్తువులు పెట్టవద్దు అని రేకులను వేయవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెట్లు నరికిన వారికి రూ.20 వేలు ఫైన్

-ప్రజాపక్షం ఎఫెక్ట్
-ఫైన్ సరే.. వారిపై కేసులేవీ..?






ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు కోల్డ్‌స్టోరేజ్ సమీపంలో నేషనల్ రహదారి ప్రక్కన ఉన్న చెట్లు నరకడంతో ప్రజాపక్షం దినపత్రికలో పచ్చని చెట్లపై గొడ్డలివేటు అని కథనాన్ని ప్రచురించడం జరిగింది. ఈ కథనాఇనకి స్పందించిన నేషనల్ హైవే అథారిటీ అధికారులు ఫారెస్ట్ అధికారులకు సిఫార్సు చేసి చెట్లు నరికిన వారికి రూ.20వేలు ఫైన్ విధించారు

**చెట్లు నరికిన వారికి ఫైన్ సరే.. కేసు లేవీ..?**

నేషనల్ హైవే ప్రక్కన ఉన్న చెట్లను ఎవరికి వారే అడ్డుగా ఉన్నాయని నరుక్కుంటూ పోతూ ఉంటే పచ్చదనం కనుమరుగు అయిపోతుంది. ఎందుకంటే మరోసారి పచ్చని చెట్లపై గొడ్డటి వేటు పడాలి అంటే భయపడాలి అనే విధంగా అధికారులు చర్యలు ఉండాలి. కేవలం ఫైన్‌లు వేస్తేనే చర్యలు సరిపోవు ఎందుకంటే ఫైన్‌లతో మరోసారి మరో పక్కన చెట్లను నరుకుతారు. వారికి భయం ఉండాలి అంటే పర్యావరణ పరిరక్షణ చట్టం క్రింద వారిపై కేసులు నమోదు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి.

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాపక్షం/వైరా :నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు జాతీయస్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ 2025వ సంవత్సరానికి గాను ఫిబ్రవరి11వ తేదిన ప్రకటించిన మొదటి సెషన్ ఫలితాల్లోన్యూలిటిల్ ఫ్లవర్ ఫౌండేషన్ పూర్వ విద్యార్థులు ప్రస్తుత మా విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను కనబరిచి విజయ దుందుభి మ్రోగించారు. 2025వ సంవత్సరానికి గాను జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్ నందు మా విద్యార్థులు 9మంది క్వాలిఫై అయి జేఈఈ అడ్వాన్స్ వ్రాయడానికి అర్హత సాధించారు. ఇందుకు కళబూశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ ఓ ప్రకటనలో తెలియజేస్తూ పూర్వ, ప్రస్తుత విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. అత్యున్నతమైన పర్సంటేజ్ సాధించిన విద్యార్థుల్లో పూరుకొండ కుషల్, మైలవరపు నాగయశ్వంత్, టి.గణేష్‌సాయి, ఆర్.షణ్ముఖప్రియ, డి.నిఖిల్, కొత్తూరు ధాన్యదీపు, పి.యశస్వి, గుడిపుడి రాహుల్, కె.దీక్షిత, బోజెడ్ల తేజశ్రీ, మడుపల్లి ఉమేష్‌చంద్ర, రాయల భానుతేజ, గోనె రమ్య, భూక్యా కళ్యాణి, ధారావత్ సంతోష్, దాసరి సంపత్‌కుమార్, బానోతు అభి తదితరులు ఉన్నారు. ఈస ందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ సుమన్ మాట్లాడుతూ వైరా డివిజన్‌లోనే కాకుండా యావత్ ఖమ్మం జిల్లా స్థాయిలోనే గొప్ప ఫలితాలు సాధించినందుకు గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ సుమన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలానికనుగుణంగా మార్పుచెందాలి

- నైపుణ్యమే గీటురాయి : ఐటిడిఏ పిఓ



ప్రజాపక్షం/భద్రాచలం : మారుతున్న కాలానికి అనుగుణంగా గిరిజన యువత మార్పు చెందాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. బుధవారం వైటిసిలో నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ స్వయం ఉపాధి పథకాలపై నిర్వహించిని కౌన్సిలింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ మారుతున్న కాలనీకి అనుగుణంగా వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. వృత్తి నైపుణ్యాలతో చైనా, జపాన్, దక్షిణ కొరియా దేశాలు ముందుకు దూసుకుపోతున్నాయని, మనం కూడా పోటీ పడాలన్నారు. పిజి,బిటెక్ చేసిన యువతీ యువకులు స్కిల్ డవలెప్ చేసుకుని వివిధ రంగాల్లో పని చేస్తూ జీవనోపాధిని పెంపొందించుకోవాలన్నారు. త్వరలో మన రాష్ట్రంలో ఉన్న యువతీ యువకులకు స్కిల్ డవలెప్‌మెంట్ యూనివర్సిటి ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. వృత్తినైపుణ్యం ఉంటే ఎక్కడైనా రానించవచ్చని తెలిపారు. వివిధ కోర్సుల్లో చేరేందుకు కౌన్సిలింగ్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరికి తప్పని సరిగా అవకాశాలు కల్పిస్తామని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ డేవిడ్ రాజ్, జేడిఎం హరికృష్ణ, జగన్, ఉపేందర్, పీటర్, మణికాంత్, సమ్మయ్య, మణికుమారి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన కళాశాల.. మన విద్యార్థులు

-వైరా ప్రభుత్వ కళాశాల లెక్చరర్లు సరికొత్త విధానానికి శ్రీకారం



ప్రజాపక్షం/వైరా: ఇంటర్మీడియట్ వార్షిక ప్రాక్టికల్ పరీక్షలు మార్చిలో జరగబోవు వార్షిక పరీక్షల దృష్ట్యా వైరా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ నవ్యజ్యోతి, లెక్చరర్లు నూతన ఒరవడికి నాంది పలుకుకుతూ కళాశాలలో చదివే విద్యార్థుల ఇళ్ళకి సాయంత్రం ఐదు గంటల నుంచి తిరుగుతూ విద్యార్థుల యొక్క హాజరు పట్టికను వాళ్ళు గత పరీక్షలు వచ్చిన మార్కులను వారి తల్లిదండ్రులు చెబుతూ ఈ నెల రోజులు కష్టపడి చదివేటట్లు చూడాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా పిల్లల చదువుకునేట్పుడు సెల్‌ఫోన్ అండ్ టివిలను అందుబాటులో ఉండకుండా చూడాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు విద్యార్థులు మంచిగా పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణత సాధించడానికిఅనేక సూచనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీనాజ్యోతితో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పరిశ సీతారత్నం ట్రస్ట్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్



ప్రజాపక్షం/వైరా: వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పరిశ సీతారాత్నం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం వైరా మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో మొదటి, రెండో, మూడో బహుమతులను రెబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్ధినిలు షేక్ జమీనా(మార్కులు 45), తిరులదాసు మాధురి(40 మార్కులు), సాధియా నాజ్ (మార్కులు 39) ఈ టాలెంట్ టెస్ట్ గొల్లపూడి వైరా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయబాబు, మాధవరావు అందజేశారు. రెబ్బవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైరా మండల విద్యాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు వెంకట్రావు, లలిత, శ్రీనివాసులు, నర్సింహారావు, దొడ్డా వరప్రసాద్, భవాని, భాగ్యలక్ష్మి, పిడి.చంద్రశేఖర్, సూర్యం, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

# పది విద్యార్థులకు మండలస్థాయి ప్రతిభా పాటవ పరీక్ష




ప్రజాపక్షం/పెనుబల్లి: పెనుబల్లి మండల స్థాయిలో వున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం వి.యం బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు నిర్వహించారు. ఈ పరీక్ష నందు మండలం నందలి 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 21 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి స్థానం టి. శ్యామ్, జట్పిహెచ్‌ఎస్ చింతగూడెం, రెండవ స్థానం సీహెచ్. వినయ్, జట్పిహెచ్‌ఎస్ చింతగూడెం, మూడవ స్థానం సీహెచ్. జోషిక, పిఎంఎస్‌హెచ్‌ఆర్‌ఐ జట్పిహెచ్‌ఎస్ వి.యం. బంజర విజేతలకు మండల విద్యాశాఖాధికారి షీల్డ్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్ బహుకరించారు. మండల స్థాయి విజేతలకు అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో కూడా పాల్గొని మండలానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్. శ్రీనివాసరావు, పి. రమేష్, ఉపాధ్యాయులు యస్కే షకీలా, సంగా వెంకటేశ్వరరావు, హనుమంతు, ముత్తయ్య, వీరాస్వామి, యం. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



ప్రజాపక్షం/బోనకల్: మండల కేంద్రంలోని బోనకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పరిశ సీతారాత్నం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మండలస్థాయి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. టాలెంట్ టెస్ట్‌లో మొదటి బహుమతి చిరునోముల జడ్పిహెచ్‌ఎస్ విద్యార్థి కె వెంకట శివతేజ, రెండవ బహుమతి రావినూతల జడ్పిహెచ్‌ఎస్ విద్యార్థిని జి శ్రీవల్లి, మూడవ బహుమతి బోనకల్ విద్యార్థిని జి మనస్విని ఎంపికయ్యారు. ఈ టాలెంట్ టెస్ట్ బహుమతులను ఎంఈఓ దామాల పుల్లయ్య, ఆయా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా గెలుపొందిన వారికి అందజేశారు. ప్రధానోపాధ్యాయులు అట్లూరి గోపిచంద్, ఉపాధ్యాయులు నరసింహరావు, బానోత్ రమేష్, జాన్సీ, విజయలక్ష్మి ,శారద, పిఈటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 613 మంది విద్యార్థిని విద్యార్థుల పదవ తరగతి రికార్డులను పరిశీలించి రికార్డులలో ఆయా పాఠశాలల సబ్జెక్టులు వారిగా వేసిన మార్కులను మూడు రోజులు పాటు 14 మంది ఉపాధ్యాయులు రెండు బృందాలుగా ఉండి వేరువేరుగా పాఠశాలల్లో అంతర్గత మార్కులను పరిశీలించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించి విద్యాసామర్థ్యాలను, రికార్డులను పరిశీలించి మార్కుల జాబితాలను తయారు చేస్తున్నట్లు బృందం టీం లీడర్లు పవన్ కుమార్, రమణయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మౌలాలి, రవిరాజ్ , జ్యోతి నిర్మల, మధు, రహీం, గాంధీ తదితర ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు.